RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 158 ఆదివారం, ఏప్రిల్ 06 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

## శ్రీరామ నవమి శోభ యాత్ర..

### కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు




**హైదరాబాద్ :** శ్రీరామ నవమి సందర్భంగా రేపు (ఏప్రిల్ 6) నగరంలో జరగనున్న శ్రీరామ నవమి శోభ యాత్రకు ముందు, హైదరాబాద్ నగరం అంతటా శాంతి, ప్రజా భద్రతను కల్పించేందుకు హైదరాబాద్ పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ ఈ ఏర్పాట్లను సమీక్షించారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, యాత్రలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకోవాలని సీనియర్ అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ప్రధాన ఊరేగింపులో ట్రాఫిక్ నిర్వహణ, జనస మూహ నియంత్రణ చాలా కీలకం అని తెలిపారు. అదనపు పోలీసు సిబ్బందిని మోహ రించి.. ఊరేగింపు మార్గంలోని ప్రధాన కూడళ్లలో ప్రత్యేక నిఘా నిర్వహిఁచాలని సూచిం చారు. యాత్రలో మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే అవకా శం ఉన్నందున, ప్రార్థనా స్థలాలు, సున్నితమైన ప్రాంతాలు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. శాంతిభద్రతలను కాపాడటానికి ప్రతి జోన్ లో అదనపు పోలీసు బలగాలను మోహ రించాలని తెలిపారు. ఈ ఊరేగింపు సమయంలో శాం తిని కాపాడుకోవాలని, నగర ప్రజలు పోలీసు అధికారులకు సహకరించాలని సివి ఆనంద్ విజ్ఞప్తి చేశారు. ఏవైనా అనుమానాస్పద కార్యక లాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. యాత్రను సురక్షితంగా, శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించడమే లక్ష్యమని, ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని సి.వి. ఆనంద్ ఉద్ఘాటించారు.

## మళ్ళీ పదేళ్ళు కాంగ్రెస్ దే అధికారం.. ఎందుకంటే



**వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలో మరో పదేళ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని మంత్రి కొండా సురేఖ అభిప్రాయం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మొద్దని, రాష్ట్ర ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆమె ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. నేడు వరంగల్ నగరంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కొండ సురేఖ సన్న బియ్యం పంపిణీని అన్నివర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ సన్నబియ్యం పంపిణీ ఆగదని పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీ చేసిన మంత్రి కొండా సురేఖరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికి ఆదర్శమని అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. నేడు వరంగల్ తూర్పు నియోజకవర్గం వ్యాప్తంగా రేషన్ దుకాణాలలో లబ్ధిదారులకు సన్న బియ్యం అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందన్నారు.

## ప్రతి భక్తుడికి ముత్యపు తలంబ్రాలు అన్నప్రసాదాలు



**ఒంటిమిట్ట :** శ్రీరామ నవమి ఉత్సవాలకు ఒంటిమిట్ట ఆలయంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతీ ఏటా ఈ ఆల యంలో వైభవంగా వేడుకలు నిర్వహిస్తారు. ఒంటిమిట్ట ఏకశిలానగరంలో ఏప్రిల్ 11న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యపు తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించేలా నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ముందస్తు ఏర్పాట్ల పైన టీటీడీ అధికారులు సమీక్ష చేసారు. అధికారులకు పలు సూచనలు ఇవ్వటంతో పాటుగా చేపట్టా ల్సిన చర్యల పైన దిశా నిర్దేశం చేసారు. ఒంటిమిట్టలో ఏర్పాట్లుఒంటిమిట్టలో సీతారామ కల్యాణోత్సవానికి వచ్చే ప్రతీ భక్తుడికి ఈ సారి ముత్యాల తలంబ్రాలతో పాటుగా అన్నప్రసాదాలు అందించ నున్నారు. ఈ మేరకు ఏర్పాట్ల పైన టీటీడీ జీఈవో సమీక్ష చేసారు. క్షేత్ర స్థాయిలో అధికారులు పటిష్ట ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 120 గ్యాలరీల లో ఉండే భక్తులతో పాటు, కల్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## టన్నెల్ లో కొనసాగుతున్న వెంటిలేషన్ పనులు



**కర్నూలు:** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలను వేగవంతం చేశారు. శనివారం ఉదయం మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్ ప్రక్రియను ముందుకు కొనసాగించారు. సహాయక చర్యలకు ఆటంకంగా ఉన్న అన్ని పరిస్థితులను అధిగమిస్తూ, నిరంతరాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు పూర్తిస్థాయిలో నిర్విఘ్నంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి తెలిపారు. శనివారం సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షించిన ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సమావేశం నిర్వహించారు. వేగవంతంగా సహాయక పనులుటన్నెల్ లోపల స్టీల్ తొలగింపు పనులు, మట్టి తవ్వకాలు, ఊట నీటిని బయటకు తరలించే ప్రక్రియ, కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టి నీ టన్నెల్ బయటకు చేరవేసే ప్రక్రియ, సమాంతరంగా జరుగుతున్నట్లు శివశంకర్ తెలిపారు. సహాయక బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. జీఎస్ఐ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం టన్నెల్ ప్రమాద ప్రదేశం వద్ద పరిస్థితులను గమనిస్తూ,సహాయక బృందాల ఉన్నతాధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు.

## హెచ్‌సీయూ భూముల వ్యవహారం కేసీఆర్ ఏమన్నారంటే



**హైదరాబాద్ :** హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరైంది కాదని అన్నార. ఈ సందర్భంగా హెచ్‌సీయూ విద్యార్థులు, వారికి అండగా నిలిచిన పార్టీలకు కేసీఆర్ అభినందనలు తెలిపారు. హెచ్‌సీయూ ఉదంతాన్ని ప్రభుత్వం గుణపాఠంగా తీసుకోవాలని కేసీఆర్ హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టిందన్నారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా తాము తీర్చిదిద్దితే నిలబెట్టుకోవడం ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని విమర్శించా రు. ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక ప్రతిష్ఠను ఈ ప్రభుత్వం దిగజార్చిందని కేసీఆర్ మండిపడ్డారు. హెచ్‌సీయూ విషయంలో మరోసారి రాష్ట్ర ప్రతిష్ఠను దిగజార్చేలా చేశారని కేసీఆర్ కాంగ్రెస్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. ఆ మూడు జిల్లాల నేతలతో కేసీఆర్ కీలక భేటీబీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే. చంద్రశేఖర్ రావు గారి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన శనివారం ఎర్రవెల్లి నివాసంలో నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు సిహెచ్. లక్ష్మారెడ్డి, ఎస్. నిరంజన్ రెడ్డి, వీ. శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, ఆల్. వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నేతలు డా. ఆంజనేయ గౌడ్, హనుమంతు నాయుడు, గట్టు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ముఖ్య నేతలు మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు

## తెలంగాణలో రెండు రోజులు వర్షాలు ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్



**హైదరాబాద్ :** తెలంగాణలో మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ద్రోణి ప్రభావం కారణంగా ఏప్రిల్ 7,8 తేదీల్లో పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడిం చింది. శని, ఆదివారాల్లో మొత్తం పొడి వాతావరణమే ఉండనుందని పేర్కొంది. ఏప్రిల్ నెల 7న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఏప్రిల్ నెల 8న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆ తర్వాత రానున్న మూడు రోజుల్లో రెండు నుంచి 4 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని తెలిపింది. కాగా, గడిచిన 24 గంటల్లో వరంగల్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్క తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసినట్లుగా టీజీడీపీఎస్ పేర్కొంది.

## అదిలాబాద్ లో పౌర విమానయాన సేవలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రక్షణ మంత్రి



**ఆదిలాబాద్ :** విమానాశ్రయం ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆది లాబాద్ వాసుల కలలు త్వరలోనే ఫలించ బోతున్నాయి. ఆదిలాబాద్?లోని రక్షణ శాఖకు సంబంధించిన వైమానిక విమానాశ్రయంలో పౌరవిమానయాన సేవ లు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలి పారు. ఈ మేరకు రాజ్‌నాథ్ సింగ్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశారు. కీలకమైన ఆదిలాబాద్ విమానాశ్రయంలో వాయుసేన శిక్షణ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని, దీంతోపాటు.. పౌర విమాన సేవల కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నట్లు స్పష్టం లేఖలో చేశారు. స్థానిక ప్రజలు, నాయకుల నుంచి కొంతకాలంగా వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ కి 29 జనవరి, 2025 నాడు కిషన్‌రెడ్డి లేఖ రాశారు. వ్యక్తిగతంగా కలిసి ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన భూములను ప్రజావసరాలకు సద్వినియోగం చేసేలా చొరవ తీసుకోవాలని కోరారు. దీనిపై రక్షణ శాఖ అధికారులతో చర్చించిన తర్వాత సానుకూల నిర్ణయాన్ని తెలియజేస్తూ కిషన్‌రెడ్డికి లేఖరాశారు. రాజ్‌నాథ్ సింగ్ సానుకూల స్పందనను కిషన్‌రెడ్డి హృదయపూర్వకంగా స్వాగతించారు. ఇందుకుగానూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## సిఫార్సు లేఖల పై తాజా మార్గదర్శకాలు బ్రేక్ దర్శనాలు ఇక వీరికే



**తిరుమల:** టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇచ్చేలా కొత్త ప్రణాళికలు సిద్ధం చేసింది. అందులో భాగంగా సిఫారసు లేఖలు.. బ్రేక్ దర్శనాల పైన కొత్త మార్గ దర్శకాలు ఖరారయ్యాయి. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు ఆమోదిస్తున్న వేళ బ్రేక్ దర్శనాల కోసం ఒత్తిడి పెరుగుతోంది. దీంతో, సిఫారసు లేఖల నియంత్రణ దిశగా కొత్త మార్గదర్శ కాలను విడుదల చేసారు. అందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఆన్ లైన్ పోర్టల్ అందుబాటు లోకి తెచ్చింది. ఇక నుంచి టీటీడీ ఖరారు చేసిన విధానంలో వచ్చే లేఖలనే అనుమతిస్తారు. ప్రత్యేక పోర్టల్‌తెలంగాణ ప్రభుత్వం వినతి మేరకు టీటీడీలో ఆ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతిస్తున్నారు. కాగా, ఇక నుంచి టీటీడీకి సిఫార్సు లేఖలను ఆన్‌లైన్‌లో పంపించేందుకు ప్రత్యేకంగా ఓ పోర్టల్‌ను రూపొందించారు. ఇక నుంచి లో సిఫార్సు లేఖల్ని నమోదు చేయడం తప్పనిసరని తెలంగాణ సీఎంఓ స్పష్టం చేసింది. టీటీడీలో దర్శనం కోసం ఇచ్చే లేఖలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను రూపొందిం చింది. తాజా మార్గదర్శకాలను ప్రజా ప్రతినిధులకు పంపారు. సీఎం కార్యాలయం రూపొందించిన పోర్టల్ నుంచి భక్తులు, దర్శన వివరాలతో జనరేట్ చేసిన లేఖలను మాత్రమే టీటీడీ పరిగణ లోకి తీసుకుంటుందని తెలంగాణ సీఎం కార్యాలయం స్పష్టం చేసింది. ప్రజా ప్రతినిధులు సంతకం చేసిన తర్వాత స్కాన్ చేసిన లేఖను టీటీడీకు అప్‌లోడ్ చేసి అసలు లేఖను భక్తులకు ఇవ్వాలని సూచించారు. సీఎంఆర్‌ఎఫ్ కోసం ఉపయోగించే లాగిన్ వివరాలనే టీటీడీ దర్శనం పోర్టల్‌కూ ఉపయోగి ంచాలన్నారు. ప్రజాప్రతినిధులు తమ కోటాకు మించి సిఫా ర్సు లేఖలు ఇవ్వడం, వాటితో తిరుమలకు వెళ్లిన భక్తులు ఇబ్బంది పడటం వంటి అనుభవాల నేపథ్యంలో ఆన్‌లైన్ విధానాన్ని తీసుకువచ్చారు. ఇప్పటికే నిర్ణయించిన మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధులు సిఫార్సు లేఖల్ని సోమవారం నుంచి గురువారం వరకు దర్శనాలకే జారీ చేయా లి. ఒక రోజుకు ఒక లేఖ మాత్రమే ఇవ్వాలి. సోమ, మంగళవారాల్లో వీఐపీ బ్రేక్‌దర్శనం కు అనుమతి ఇస్తారు. దీంతోపాటు వసతి కూడా ఇస్తారు. బుధ, గురువారాల్లో రూ.300 దర్శనం ఉంటుంది. వసతి సౌకర్యం ఉండదు. భక్తులు ఒరిజినల్ లేఖతో వెళ్లాల్సి ఉంటుంది.

# సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన మహానుభావులు బాబూ జగ్జీవన్ రాం





**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:**సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం కె నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యా పేట జిల్లా. సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం నందు ఘనంగా బాబూ జగ్జీవన్ రాం 118 వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగినది భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 118 వ జయంతి వేడుకలు సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగినది జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ బాబూ జగ్జీవన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పిమాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని, సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవిత కాలం పోరాడారని, అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని అన్నారు. జగ్జీవన్?రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు తీసుకపోవాలని అన్నారు, ముఖ్యంగా యూనిఫాం సర్వీస్ తరపున ప్రత్యేక ఘనంగా నివాళి అర్పించారు. సిబ్బంది అందరుకు కూడా సమాజంలో సమానత్వం చూపాలని అన్నారు. సిబ్బంది పోలీసు విధులు పట్ల, ప్రజల సేవల పట్ల అంకితభావంతో పని చేయాలని కోరారు. మహిళా సిబ్బంది అందరితో సమానంగా విధులు నిర్వర్తిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, డి.ఎస్పీ లు మట్టయ్య, నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు, ఆర్ ఐ నారాయణ రాజ, ఆర్ఎస్సైలు సురేష్, అశోక్, రాజశేఖర్, సాయిరాం, మహిళా ఎస్సై ఝాన్సిరాణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే. ఆర్. నాగరాజు, ఏం.ఎల్.సి బస్వరాజు సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ లు బాబు జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్ రాం పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. భారత పార్లమెంటు లో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడు జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశ మొట్ట మొదటి క్యాబినెట్ లో కార్మిక శాఖా మంత్రిగా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా పనిచేసారు. దేశంలో ఎన్నో చట్టాలను ప్రవేశ పెట్టిన ఘనత బాబు జగ్జీవన్‌రాం కె దక్కుతుందని అన్నారు. భారతదేశం లో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం మరువ లేనిదని ఈ సందర్భంగా తన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ మామిండ్ల రాజు, నేషనల్ డాక్టర్ పులి అనిల్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఎం.విజయ్ కుమార్, బండారి జనార్ధన్, హన్మకొండ రాజేందర్, మహమ్మద్ జాఫర్, మాడిశెట్టి సతీష్, ఎస్. కుమార్ యాదవ్, మహమ్మద్ నసీర్, మాడిశెట్టి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి డా" బాబు జగజీవన్ రామ్

### మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి:**దళితుల అభ్యుదయానికి నిరంతరం కృషి చేసిన సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కొనియాడారు శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ క్రాస్ రోడ్ బాలానగర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి సమ సమాజ స్థాపనకు జీవిత కాలం శ్రమించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు 40 సంవత్సరా లు సుదీర్ఘంగా పార్లమెంటులో శాసనసభలో వివిధ హోదాలలో పని చేసి బడుగుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు తన సేవలను అందించారు అని అన్నారు రాజ్యాంగం లోని చట్టాలను సవరణలను హక్కులను బడుగు బలహీన వర్గ ప్రజల అభివృద్ధికి ఉపయోగించిన మహనీయుడని అన్నారు ఈ కార్యక్రమంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహక చెక్కులను అదనపు కలెక్టర్ అందజేశారు దళితుల అభ్యున్నతికి కృషిచేసిన వారికి దళిత రత్న అవార్డులు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆలపించిన పాటలు అందరినీ ఎంతగానో ఆహ్లాద పరిచాయి శ్రీ వెంకటేశ్వర నృత్య నికేతన్ ఆధ్వర్యంలో ప్రతిభా రాజ్ గౌడ్ అధ్యక్షతన చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్యాంప్రకాష్ బాలానగర్ ఏసిపి షెడ్యూల్ కులాల వివిధ సంఘాల అధ్యక్షులు సభ్యులు సంబంధిత అధికారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## జాబ్ మేళా పోస్టర్ విడుదల చేసిన మంత్రి సురేఖ

### జిల్లాలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా తాను ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా పోస్టరును స్థానిక కలెక్టర్ సత్య శారదా వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితర నాయకులతో మంత్రి కొండా సురేఖ శనివారం రిలీజు చేశారు. జిల్లాలో నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టరును విడుదల చేస్తూ మంత్రి మీడియాతో మాట్లాడారు. వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచు కోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభం అవుతుందని మంత్రి గుర్తు చేశారు.

## నల్లంపల్లి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక ఏప్రిల్ 5:**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ పేరు పొందిన స్వాతంత్ర సమరయోధుడు సమరయోధుడు సంఘ కర్త రాజకీయవేత్త బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడు అతను బాపుజీగా ప్రసిద్ధుడు భారత పార్లమెంటరీలో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండ ఉప ప్రధానిగా వ్యవహారించాడు 1935లో అంటరాని వారికి సమనవత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెసుడ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థ స్థాపించడంలో అతను కీలకపాత్ర పోషించాడు 1937 లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు ఆ తర్వాత గ్రామీణ కార్మికుల ఉద్యమాని నిర్వహించినా మహానాయకుడు అని ఆయన సేవలు ఎప్పుడు మరువలేనివీ అని సోసైటీ చైర్మన్ బగిలి నాగిశెట్టి పాటిల్ వారి సేవలను కొనియాడారు ఈయొక్క కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ రెడ్డి, నల్లంపల్లి సొసైటీ చైర్మన్ నాగిశెట్టి, బి సిద్దన పాటిల్, అంగన్ వడి టీచర్లు స్వప, మంజుల, ఆశవర్కర్ లలిత, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు


## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 05:** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు పెద్ద కుమారుని రామ్ చరణ్ తేజ్. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, అయిత పరంజ్యోతి పాల్గొని ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, అయిత పరంజ్యోతి, అయిత రఘు రాములు, ఎర్ర యాదగిరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, మేకల రవి, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు

## అణగారిన వర్గాల అభివృద్ధి దోహదపడిన జగ్జీజవన్ రామ్

### ఘనంగా నివాళులు అర్పించిన టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :**భారత ఉప ప్రధానిగా, కేంద్ర మంత్రిగా సుదీర్ఘ కాలం పనిచేసి అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు బాబు జగ్గీజివన్ రామ్ అని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. శనివారం నాడు జగ్గీజివన్ జయంతి సందర్భంగా ఘటకేసర్ లో ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమం లో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి అధ్యక్షులు వేముల మహేష్ కుమార్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మామిడ్ల ముత్యాల యాదవ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ మండల్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం

### ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:** దేశంలోని అణగారిన వర్గాల కోసం అర్థ శతాబ్దపు కాలం సబ0డ వర్గాల అభివృద్ధి కోసం వినలేని కృషిచేసిన సమతవాది స్వాతంత్ర సమరయోధుడు, భారత దేశ మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగజీవన్ రాం 118వ జన్మదినం పురస్కరించుకొని కొండపాక మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్. అనంతరం ఆయన మాట్లాడుతూ కులరహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు అయిన జగ్జీవన్ రామ్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన చూపినదారిలో నడుస్తూ కుల మతాలకతీతంగా అందరం సమానమే అనే సహృద్భావంతో దేశ ఉన్నతికి తోడ్పడాలి నేటి యువత అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్ , సిద్దిపేట జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు వడ్లకొండ రవీందర్, ఉపసర్పంచ్ నరసింగారావు, ఆత్మ కమిటీ సభ్యులు డైరెక్టర్లు పబోజు వీరబ్రహ్మం దుంపలపల్లి శ్రావన్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ కుంచెం రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా** :పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మండా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయం లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘన నివాళి అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ... ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు.సమసమాజ స్థాపన కోసం బాబూ జగ్జీవన్ రామ్ జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం గా నిలుస్తుందని అన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, సిఐలు స్వామి, రమేష్, ఆర్ ఐ కామరాజు ,సెక్షన్ సూపరిండెట్ జానకి రామ్, ఐటి కోర్ టీమ్ ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేటి నుండి నెల రోజుల పాటు 30 సిటీ పోలీస్ యాక్ట్ అమలులో వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. శాంతి భద్రత పరి రక్షణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా మీటింగ్ ర్యాలీలు, ఉరేగింపులను నిర్వహించడం నిషేధించ బడ్డాయి. అలాగే ఎవరైన బహిరంగ ప్రదేశా ల్లో మద్యం సేవించడం నేరమని, వృద్దులు, రోగులతో పాటు, విధ్యార్థుల చదువులను దృష్టిలో పెట్టు కోవడంతో పాటు శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడం లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్‌లను వినియోగించడంపై నిషేధాన్ని కోనసాగించడం జరుగు తుందని ఎవరైన తప్పని సరిగా మైక్‌లను ఏర్పాటు చేయాలనుకునేవారు సంబంధిత ఏసిపి అధికారుల నుండి తప్పని సరిగా అనుమతులు తీసుకోవాల్సి వుంటుందని మైక్ కేవలం ఉదయం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకు మాత్రమే వినియోగించుకోవాల్సి వుంటుందని ఎట్టి పరిస్థితుల్లో రాత్రి సమయాల్లో మైకులను వినియోగించరాదని, అలాగే హస్పటల్స్, విద్యాలయాలకు వంద మీటర్ల పరిధిలో మైకులను ఏర్పాటు చేయరాదని, ఈ నిషేధ ఉత్తర్వులు తేది 06-04-25 నుండి తేది 05-05-25 వరకు అమలులో వుంటుందని, ఏవరైన ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియ జేసారు.

# ప్లాస్టిక్, కాలుష్యము మాదక ద్రవ్యాల అవగాహన ర్యాలీ




**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**ఎస్సార్ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ఐదవ రోజు సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో ఎస్సార్ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ కో..ఆర్డినేటర్ డా.కె. రవీందర్ పర్య వేక్షణలో ప్లాస్టిక్ కాలుష్యం మాదక ద్రవ్యాల పై అవగాహన, స్వచ్ఛ భారత్ వంటి అంశాలపై అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో సుమారు 212 మంది వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారు గ్రామస్తులకు ప్లాస్టిక్ వినియోగము తగ్గించాలని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పరిశుభ్రత పాటించాలనే సందేశాలను వినూత్నమైన రీతిలో అందించారు ఈ ర్యాలీ ద్వారా ప్రజలలో సామాజిక బాధ్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఎంచుకున్నారు.

# తెలంగాణ స్టేట్ ఆర్ట్ గ్యాలరీ చిత్ర ప్రదర్శనకు సాగంటి మంజుల చిత్రం ఎంపిక



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**జనవరి 25, 26 తేదీలలో ప్రముఖ చిత్రకారుడు శిల్పి ఏలూరి శేష బ్రహ్మం కాకతీయ శిల్ప సంపద గురించి తెలుసు కోవడానికి నిర్వహించిన కాకతీయ టెంపుల్ స్కెచింగ్ స్టడీ టూర్ లో రెండు తెలుగు రాష్ట్రాల నుండి 60 మంది ఆర్టిస్టులు పాల్గొనగా... వారు వేసిన వందల చిత్రాల నుండి ఎంపిక కాబడిన చిత్రాలతో ఈ నెల 12 నుండి 14 తేదీల వరకు హైదరాబాద్ మాదాపూర్ లోని తెలంగాణ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో నిర్వాహకులు గొప్ప ప్రదర్శన ఏర్పాటు చేయబోతున్నారు. హన్మకొండ గోపాలపుర్ కి చెందిన చిత్రకారిణి, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల వేసిన చిత్రం హైద్రాబాద్ లో జరిగే ప్రదర్శనకు ఎంపిక అయింది. ఆమె వేసిన చిత్రం మూడు రోజుల పాటు ప్రదర్శనలో ఉంచనున్నారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ కాకతీయ గడ్డ మీద పుట్టిన నాకు, కాకతీయ శిల్ప సంపద పై ఉన్న అభిమానానికి నేను వేసిన చిత్రం ఎంపిక కావడం నాకు గర్వకారణం అని తన సంతోషాన్ని మీడియా తో పంచుకుంటూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళి



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక):** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావుకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మరియు బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోల్ నవీన్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల కోసం అలుపెరగని కృషి చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని, ఆత్మవిశ్వాసమే ఆయుధంగా నవ భారత నిర్మాణానికి పునాదులు వేసిన మహనీయుడని కుల రహిత సమాజం కోసం పాటుబడిన బడుగు బలహీన వర్గాల నేత అని,, దేశ స్వాతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన కొనియాడారు. కుల రహిత సమాజం కోసం యావత్ జీవితం పోరాడిన మహా నేత అని, స్వాతంత్ర సమరయోధుడిగా సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రావ్ జీవితం ఆద్యంతం ఆదర్శనీయమని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, తక్కెళ్ళ నాగార్జున చారగుండ్ల సాయి,,కోడూరి వినయ్, రాహుల్, గణేష్ యరమాద శేఖర్ పాల్గొన్నారు

# విద్యార్థి సర్వతోముఖ అభివృద్ధికి పాఠశాల పునాది

**పిల్లల్ని సరైన దిశలో ప్రోత్సహించండి. బెటాలియన్ కమాండెంట్ పెద్దబాబు . విశ్వశాంతిలో 110 మందికి చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రదానం.**





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 05:**విద్యార్థి దశలో చదువు తోపాటు విభిన్న రంగాలలో రాణించడానికి పాఠశాల పునాదిగా పనిచేస్తుందని గంగారం 15వ బెటాలియన్ దళాధిపతి పెద్ద బాబు అన్నారు.స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో 110 విజ్ఞాన శాస్త్ర అంశాలను ప్రధానంగా తీసుకుని 110 మంది విద్యార్థులు 'డూ సంథింగ్' గ్రేట్ పేరిట ప్రదర్శించిన అంశాలు చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ గుర్తింపు పొందాయి. ఈ సందర్భంగా సంస్థ నుండి వచ్చిన ప్రతిభ గుర్తింపు పత్రాలను శనివారం కమాండెంట్ పెద్ద బాబు, అసిస్టెంట్ కమాండెంట్ రంగారెడ్డి లచే 110 మంది విద్యార్థులకు అందచేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కమాండెంట్ మాట్లాడుతూ... విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఇక్కడ చదువుతోపాటు వేమన శతకం, భగవద్గీత , చేతిరాత, ప్రముఖ దినాలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు.

**ఉపాధ్యాయులు ప్రత్యక్ష దైవాలు.**

సహాయ దళాధిపతి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యక్ష దైవాలు. పిల్లల ముందు గురువులను కించపరచడం మానుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు కలిసి విద్యార్థులను సరైన దిశలో ప్రోత్సహిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... గత ఏడాది 62 మంది విద్యార్థులతో " సైంటిఫిక్ ఫ్యాక్ట్స్ ఎక్స్పరిమెంట్స్" అనే అంశంపై తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించటం జరిగిందన్నారు. ఆ స్ఫూర్తితో ఈ ఏడాది ఛాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కొరకు కృషి జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాయిబాబా, పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# హాజరు యాప్ తో అంగన్వాడి ఆందోళన

**(వాస్తవాలు చూపించదు ఈ యాప్)**




**చేబ్రోలు,ఏప్రిల్ 5 (మన ప్రజాప్రతినిధి) :** అంగన్వాడీ, కేంద్రాలలో పిల్లల హాజరుకు ఆ శాఖ నూతనంగా రూపొందించి అమలులోకి తెచ్చిన యాప్.అంగన్వాడీ కార్యకర్తలకు శిరోభారంగా మారింది. కేంద్రాలకు వచ్చిన జీరో టు ఫైవ్ పిల్లలను హాజరు నిమిత్తం ఫోటోలు తీసి యాప్ లో అప్లోడ్ చేస్తుంటే వాస్తవ హాజరు సంఖ్యకు యాప్ తీసుకునే సంఖ్యకు చాల వ్యత్యాసం కనబడు తోంది.ఒక్కోసారి అసలు పిల్లల హాజరు సంఖ్య సున్నాగ చూపిం చడం గమనార్హం. యాప్ లో సాంకేతిక లోపాలు పిల్లల హాజరు నమోదుకు ఆటంకంగా మారింది. దీంతో అంగన్వాడి కార్యకర్తలు అధిక సమయం హాజర నమోదుకే కేటాయించి ఫోన్లు చేత పట్టుకొని సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తుంది. ప్రీ ప్రైమరీ స్కూల్ పిల్లల హాజరు నమోదుకు అనుగుణంగానే కేంద్రంలో గుడ్లు, పాలు,బాలామృతం తదితర రేషన్ పంపిణీ కార్యకర్తలు రిజిస్టర్లో నమోదు చేయాల్సి ఉంటుంది. కేంద్రానికి వచ్చిన పిల్లల వాస్తవ సంఖ్య ఎక్కువగా ఉన్న యాప్ తక్కువగా చూపించడంతో కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు.మిగిలిన పిల్లల రేషన్ పంపిణీ విషయం ఏంటని ఆవేదన చెందుతున్నారు.ఈ సమస్య ను వారిపై అధికారులకు తెలిపిన పెద్దగా ఫలితం ఉండక పోవడంతో నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న కొమ్మూరి,ధన్వంతి





**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:**గ్రామ పాదయాత్రలో భాగంగా చెర్యాల మండలం ఆకునూరు గ్రామంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ,నియోజకవర్గ సమన్వయకర్త శ్రీమతి లకావత్ ధన్వంతి గ్రామంలో తొలుత అంబేద్కర్,గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అంబేద్కర్ ,మహాత్మా గాంధీ ,రాజ్యాంగాన్ని చేతపట్టుకుని పాదయాత్రగా గ్రామంలో పర్యటించారు.గ్రామ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.పార్లమెంట్ సాక్షిగా బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి మోదీ సమర్థించడం సిగ్గుచేటని,ప్రధాని మౌనం వహించడం పట్ల కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం దేశంలోని అన్ని రాష్ట్రాలలో పాదయాత్రగా పర్యటిస్తుంది.ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారి సూచనలతో జనగామ జిల్లాలో పాదయాత్ర కార్యక్రమం ప్రారంభమైందని తెలిపారు.జిల్లాలోని అన్ని మండలాల మరియు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమలో చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి, %జుఖఎం% చైర్మన్ మెరుగు కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగంరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కర్క సంతోష్, దాసరి శ్రీకాంత్, మండల,గ్రామ సీనియర్ నాయకులు,మహిళా నాయకులు,పార్టీ అనుబంధ నాయకులు, ప్రజలు ,కో ఆర్డినేటర్లు అందరూ పాల్గొన్నారు.

# భారత దేశ మాజీ ఉప ప్రధానీ డాక్టర్ బాబు జగ్జివన్ రామ్ గారి117వ జయంతి వేడుకలు

**బాబు జగ్జివన్ రామ్ సేవలు మరువలేనివి**




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్** :బారతదేశ మాజీ ఉపప్రదాని డాక్టర్ బాబు జగ్జివన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాలజీనాగర్ లోనో ఘనంగా నిర్వహించారు. బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.జవహర్ నగర్ మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు మండల సురేందర్, ప్రధాన కార్యదర్శి మొగిలి పాక పరశురాం, తూటి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో బారతదేశ మాజీ ఉపప్రదాని డాక్టర్ బాబు జగ్జివన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ కమిషనర్ వసంత, మేనేజర్ నాగేష్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, బిఆర్ఎస్ అధ్యక్షులు కొండల ముదిరాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శంకర్, మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ , మాజీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సబ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, జవహర్ నగర్ అన్ని రాజకీయపార్టీల నాయకులు, అధికారులు, కుల, ప్రజా సంఘాల నాయకులు,ముస్లిం మైనారిటీ నాయకులు, పత్రికా సోదరులు, పాల్గొని పూలమాలలు వేసి నివాళు లర్పించారు, కులమతాలకు అతీతం గా ఎంతో ఘనంగా నిర్వహించారు.

# డా.బాబు జగ్జీవన్ రామ్ కి నివాళులు అర్పించిన డిఎస్. మహేష్

## పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్. జగదీశ్వర్ రెడ్డి వెలటూర్ గ్రామంలో ఘన నివాళులు అర్పించిన గ్రామస్తులు



**వనపర్తి జిల్లా 5మన ప్రజా ప్రతినిధి:**బాబుజిగా ప్రఖ్యాతిగాంచిన జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సుకోసం, తన జీవితం అంకితం చేసిన దళిత చిహ్నం, సామాజిక విప్లవ యోధుడు, బాబు జగ్జీవన్ రామ్ నేడు ఆయన 117 వ జయంతి జరుపుకుంటున్నామని డిఎస్.మహేష్ అన్నారు. ఈ సందర్భంగా డిఎస్. మహేష్ మాట్లాడుతూ, ఒకవైపు దేశ స్వతంత్రం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వ కోసం, అనగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని కృషి చేశారని అన్నారు. దళిత హక్కులను చట్టా రూపంలో తీసుకువచ్చిన మహా మేధావి. 1908 ఏప్రిల్ 5, బీహార్ లోని షాబాద్ జిల్లాలోని చాంద్వా గ్రామంలో శోభిరామ్, బాసంతి దేవి లకు జగ్జీవన్ రామ్ జన్మించారు. జగ్జీవన్ ఆయన తండ్రి మొదట్లో బ్రిటిష్ ఆర్మీలో పని చేసేవాడు. ఆ తర్వాత కొన్నాళ్ళకు రాజీనామా చేసి సొంత గ్రామములోని వ్యవసాయం చేసుకుంటూ స్థిరపడి పోయారు. తన 6 వ ఏట నుంచి సొంత గ్రామంలోని పాఠశాలలో చేరారు బాబూజీ. అదే సమయంలో ఆయన తండ్రి మరణించారు. అంతటి దుఃఖ పరిస్థితుల్లోనూ పిల్లల్ని పాటశాలకు పంపినారు. బసంతి దేవి. తండ్రి జీవన తాత్రిక బాటలో అహింస తత్వాన్ని పుణికి పుచ్చుకొని, జాతీయ ఉద్యమంలో గాంధీ స్ఫూర్తితో పాల్గొని దేశ రాజకీయాల్లో ఒకసారి కొత్త నినాదంగా మారిన వ్యక్తి ని,జ్ఞాపకం చేసుకుంటు,,నివాళులర్పిస్తున్నానని డిఎస్. మహేష్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్.జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని ఆర్.జగదీశ్వర్ రెడ్డి అన్నారు. రాజకీయ వేత్తగా, మరియు సంఘసంస్కర్తగా, భారత పార్లమెంటు లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి, ఉప ప్రధానిగా కూడా వ్యవహరించారని గుర్తు చేశారు 1935 లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్ట్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. అంతటి మహా మేధావి చేసిన ఈ పోరాటాల వల్లనే ఏప్రిల్ 5 నా బాబు జగ్జీవన్ రామ్ జయంతి జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్.జగదీశ్వర్ రెడ్డి( బంగ్లా బాబు), దళిత నాయకుడు డిఎస్.మహేష్, నరాల విజయ్ కుమార్, ఉప్పరి రామ్ చంద్రయ్య, జివిల్.మహేశ్వర్ రెడ్డి, జివిల్ అనంతరెడ్డి, ట్రాక్టర్ మల్లయ్య, జి. ఆంజనేయులు, పి. మల్లికార్జున్, సాకలి రమేష్, కె.తిరుపతయ్య (గున్న బాయ్), గ్రామ రైస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎరుకలి శాంతన్న, నరాల కేతమ్మ, నక్కల భాస్కర్, మణిగిల్ల తిరుపతి రెడ్డి, అన్నెల బాలు, మూలమల్ల రాజేష్, సుంకరి లింగమూర్తి, జి.శసివర్ధన్ రెడ్డి, డి.శివా నంద సాగర్, ఏ.రాములు, కుమ్మరి శేఖర్, వి.వెంకటేష్, ఎన్.నాగభూషన్, తదితరులు పాలుగోన్నారు.

# రేపు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రియల్ 05:**ఈనెల 7 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భం గా అనగా సోమవారం ఆరోగ్య దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సత్తుపల్లి అధ్యక్షుడు ప్రముఖ కంటి వైద్యులు కట్టా శివాజీ శనివారం తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం 2కే రన్ నిర్వహిస్తున్నామని, ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు పాత బస్టాండ్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కల్లూరు ఏసిపి అని శెట్టి రఘు, మున్సిపల్ కమిషనర్ నరసింహు లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని అన్నారు. 2కే రన్ లో పాల్గొనేవారు తప్పనిసరిగా తెల్లని టీ షర్ట్ ధరించాలని, విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతి 1000,ద్వితీయ బహుమతి800, తృతీయ బహుమతి 600 రూపాయల నగదు పారితోషకం అందిస్తామని వారు తెలియజేశారు. మెడికల్ అసోసియేషన్ బాధ్యులు ఉదయం తెలిపిన సమయానికి అందరూ చేరుకొని విజయవంతం చేయాలని కోరారు. మిగిలిన వివరాలు కొరకు 8333911345 ఈ నెంబర్‌కు సంప్రదించాలని అన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ గారి 117వ జయంతి

## ఘన నివాళి అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్ :** బాబు జగ్జీవన్ రామ్ గారి 117వ జయంతి సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ ప్రధాన కూడలిలో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతుడు, మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్. బాబు జగ్జీవన్ రామ్ దళితుల కోసం మాత్రమే కాకుండా ఇతర వర్గాల కోసం పార్లమెంట్ లో ఎనలేని కృషి చేసి చరిత్రలో నిలిచి పోయిన మహా నాయకుడని అన్నారు. ఆయన దేశ వ్యాప్తంగా నాయకులకు మరియు ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, పూస రమేష్, రామకృష్ణ, దేవేందర్ కుమార్, భూపతి అశోక్, రాంచర్ల బాల నరసింహా, కొయ్యడ జయపాల్, కిరణ్, కుమార్, తిరుపతి, అజయ్, సలీం, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ మరియు మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 117వ జయంతి వేడుకలు

## ఘన నివాళులు అర్పించిన కమిషనర్ ఎన్ వసంత






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:**జవహర్ నగర్ మునిసిపల్ కార్యాలయం నందు శ్రీ బాబు జగజ్జీవన్ రావ్ గారి 117వ జయంతి వేడుకలు కమీషనర్ ఎన్.వసంత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అదే విధముగా మునిసిపల్ ఆఫీస్ పక్కన వున్నటువంటి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజ్జీవన్ రావ్ గారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డి ఇ మాధవ చారి,మునిసిపల్ మేనేజర్ నగేష్ బాబు ,జూనియర్ అసిస్టెంట్ లు,వార్డు ఆఫీసర్స్ ,జూనియర్ అకౌంటెంట్ లు మరియు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# కల్లూరు గ్రామం అంతా రామమయం



## శ్రీరామ నవమి వేడుకలు.. ప్రారంభం... కల్లూరు గ్రామం అంతా రామమయం దిగ్విజయంగా ద్వార పాలకులు, శిఖరం పున: ప్రతిష్ట కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు వేద పండితులు యజ్ఞ హోమాలు నిర్వహించారు నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్ పాల్గొన్నారు








**మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు శనివారం ప్రారంభించారు. 2012లో ఆనాటి గ్రామ పెద్దలు నిర్మించిన ఆలయం నాటి నుండి నేటి వరకు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ కొంగు బంగారంగా కొలుస్తున్నారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా నూతనంగా ద్వారపాలకలు, శిఖర పున: ప్రతిష్ట కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో వేదమంత్రాల నడు మ ఘనంగా నిర్వహించారు.వేద పండితులు కోదాడ బ్రహ్మశ్రీ వావిలాల లక్ష్మీనారాయణ సిద్ధాంతి వారి శిష్య బృందం, గ్రామ పురోహితులు నాగులపాటి రాఘవ శర్మ ఆధ్వర్యంలో కల్లూరు శ్రీ కోదండ రామాలయం ట్రస్టు ఆధ్వర్యంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రత్యేక పూలతో అలంకరించి యజ్ఞ హోమాలు నిర్వహించారు.గ్రామ ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం జరగనున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణానికి గ్రామస్తులు కుటుంబాల తో సహా అందరూ తరలివచ్చి కనులారా తిలకించాలని స్వామి కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్, గ్రామ కార్యదర్శి ఇంజమూరి సైదులు, గ్రామ ప్రముఖులు చలసాని శ్రీనివాస్ రావు, కొడాలి భాస్కర్ రావు, కొడాలి పట్టయ్య, వల్లబనేని శ్రీహరి, చలసాని మాధవ రావు, కొంజేటి కరుణాకర్ రావు, చలసాని వెంకన్న, చలసాని నాగేశ్వరరావు, సిరికొండ జానకి రాములు, మేకపోతుల శ్రీనివాస్, పల్లెపంగు నాగరాజు, నందిపాటి గురువయ్య బుడిగె రంగయ్య,బోనగిరి శ్రీనివాస్, సిరికొండ ప్రేమ్ కుమార్, మేకపోతుల నాగరాజు, సిరికొండ నవీన్, అనంతు వెంకన్న, సొల్లేటి వెంకటాచారి, మేకపోతుల పిచ్చయ్య, సంకబుడ్డి శ్రీనివాస్, అనంతు వెంకటేశ్వర్లు, గుడిగుంట్ల అశోక్, కొడాలిభార్గవ్,లక్కమల్ల నాగరాజు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తలనొప్పి ఎందుకు వస్తుంది..? ఇలాంటి లక్షణాలు కనిపిస్తే డేంజర్ అంట.. జాగ్రత్త మరి..



హార్మోన్ల మార్పులు, జన్యుపరమైన అంశాలు కూడా కూడా మైగ్రేన్ ను ప్రేరేపిస్తాయి. మైగ్రేన్ అత్యంత సాధారణ లక్షణం తలనొప్పి... సాధారణం నుంచి తీవ్రంగా మారుతుంది.. కంటి సమస్యలు కూడా మైగ్రేన్ సాధారణ లక్షణం.. ఇది కాకుండా, అనేక వ్యాధులు కూడా తలనొప్పికి కారణమని.. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.మారుతున్న వాతావరణం లేదా తక్కువ నిద్ర కారణంగా తలనొప్పి రావడం సర్వసాధారణం.. కానీ మీరు చాలా కాలంగా తలనొప్పితో బాధపడుతుంటే దానిని విస్మరించకూడదు. ఇది అనేక వ్యాధుల లక్షణం కావచ్చు. తలనొప్పి మైగ్రేన్ వల్ల కావచ్చు లేదా బ్రెయిన్ ట్యూమర్ వల్ల కావొచ్చు.. అయితే.. మైగ్రేన్ అనేది నేడు ఒక సాధారణ సమస్యగా మారుతోందని.. ఇది మహిళల్లో ఎక్కువగా సంభవిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మైగ్రేన్ నొప్పి సాధారణంగా తలలో ఒక వైపున వస్తుంది.. తరచుగా వాంతులు వంటి లక్షణాలను కూడా కలిగి ఉంటుంది.హార్మోన్ల మార్పులు, జన్యుపరమైన అంశాలు కూడా కూడా మైగ్రేన్ ను ప్రేరేపిస్తాయి. మైగ్రేన్ అత్యంత సాధారణ లక్షణం తలనొప్పి.. సాధారణం నుంచి తీవ్రంగా మారుతుంది.. కంటి సమస్యలు కూడా మైగ్రేన్ సాధారణ లక్షణం.. ఇది కాకుండా, అనేక వ్యాధులు కూడా తలనొప్పికి ఒక సాధారణ కారణం. సైనసైటిస్, మెనింజైటిస్ లాగా తలనొప్పికి కారణమవుతాయి. తలకు తీవ్రమైన గాయం కారణంగా కూడా తలనొప్పి కొనసాగుతుంది. తలనొప్పి కారణంగా, కళ్ళు, తల చుట్టూ ఉన్న ఇతర కండరాలలో కూడా నొప్పి కొనసాగవచ్చు.మీకు చాలా కాలంగా తలనొప్పి ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి..మీకు వారానికి ఒకటి లేదా రెండుసార్లు తలనొప్పి వస్తే అది సర్వసాధారణం.. కానీ తలనొప్పి.. ప్రతిరోజూ ఉన్నా.. ఉదయం నిద్రలేచిన తర్వాత తలనొప్పి మరింత తీవ్రంగా ఉన్నా .. దానితోపాటు వాంతులు లేదా దృష్టి మసకబారడం వంటి సమస్యలు ఉంటే ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి.ఇది మైగ్రేన్ లేదా బ్రెయిన్ ట్యూమర్ లక్షణం కావచ్చు.. కణితి (ట్యూమర్) ఒక ప్రాణాంతక వ్యాధి. ఉదయం నిద్రలేచిన తర్వాత నిరంతర తలనొప్పి.. తీవ్రమైన తలనొప్పి ఈ వ్యాధి సాధారణ లక్షణాలు.. కానీ ప్రజలు దీనిని తరచూ విస్మరిస్తారు.. దీని కారణంగా ఇది తరువాత తీవ్రమైన సమస్యగా మారుతుంది. మెదడు కణితి ప్రాణాంతకం కావచ్చు.అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి రావడం బ్రెయిన్ స్ట్రోక్ లక్షణం కావొచ్చు..మీకు అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి వచ్చినా.. వాంతులు అయినా.. దృష్టి మసకబారినట్లు అనిపించినా.. మాట్లాడటంలో ఇబ్బంది ఉంటే.. ఇవి బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలు కావచ్చు. బ్రెయిన్ స్ట్రోక్ అంటే మెదడుకు రక్త సరఫరా సరిగ్గా లేకపోవడం.. దీని కారణంగా మెదడు కణాలు చనిపోవడం ప్రారంభమవుతాయి. ఇది తక్షణ వైద్య సహాయం అవసరమయ్యే తీవ్రమైన వైద్య అత్యవసర పరిస్థితి.. కావున ఇలాంటి విషయాలను విస్మరించకుండా వెంటనే వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది..

# మునక్కాయలను తరచూ తినడం లేదా.. అయితే ఈ లాభాలను మీరు కోల్పోయినట్లే..!



మునక్కాయలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టంగా ఉంటుంది. మునక్కాయలతో ఎలాంటి కూర చేసినా సరే అందరూ ఇష్టంగానే తింటారు. వీటితో టమాటా కూర లేదా పులుసు చేసి తినవచ్చు.చారులో కూడా మునక్కాయలను వేస్తుంటారు.అయితే ఇవి కేవలం రుచిని మాత్రమే కాదు, మనకు పోషకాలను కూడా అందిస్తాయి. మునక్కాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజ నాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మునక్కాయల్లో మన శరీరానికి అవసరం అయ్యే అనేక విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనల్ని రోగాల నుంచి రక్షిస్తాయి. ఇన్ఫెక్షన్లు నయం అయ్యేలా చేస్తాయి. కనుక మునక్కాయలను తరచూ తినాలని చెబుతున్నారు.షుగర్ అదుపు లో ఉంటుంది ..డయాబెటిస్ ఉన్నవారికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. మునక్కాయలను తింటే శరీరం ఇన్సులిన్ ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. వీటిల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. కనుక ఈ కాయలను తింటే సీజనల్‌గా వచ్చే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.ఈ కాయల్లో క్యాల్షియం, ఐరన్ కూడా అధికంగానే ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి.మునక్కాయల్లో ఫోలిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది గర్భిణీలకు ఎంతో మేలు చేస్తుంది. ఈ కాయలను తింటే ఫోలిక్ యాసిడ్ లభించి శిశువు ఎదుగు దల సరిగ్గా ఉంటుంది.పుట్టుక లోపాలు రాకుండా నివారిం చవచ్చు.బి విటమిన్లకు నిలయం..మునక్కాయల్లో ఫైబర్ అధికం గా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ కాయల్లో ముఖ్యమైన బి విటమిన్లు ఉంటాయి.ముఖ్యంగా నియాసిన్, రైబోఫ్లేవిన్, విటమిన్ బి12 అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ కాయలను తరచూ తింటే విటమిన్ల లోపం ఏర్పడకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా విటమిన్ బి12 లోపం తొలగిపోతుంది.మునక్కాయల్లో అధికంగా ఉండే ఫైబర్ గ్యాస్ సమస్యను తగ్గిస్తుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. మునక్కాయల్లో ఉండే యాంటీ బయోటిక్ గుణాలు శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో కణాలు ఆక్సిజన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటాయి. దీని వల్ల రక్తం శుద్ధి అవుతుంది.మునక్కాయల్లో యాంటీ కోవిడ్ లక్షణాలు ఉంటాయి.ఈ కాయలను తింటే కోవిడ్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని గతంలోనే సైంటిస్టులు వెల్లడించారు. మునక్కాయలను తినడం వల్ల దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి.గాలి సరిగ్గా ఆడుతుంది. మునక్కాయల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి.ఇవి ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తాయి. తరచూ ఈ కాయలను తింటే నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం పొందవచ్చు